
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం




ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శనివారం 15-11-2025 సంపుటి : 1 సంచిక : 71 ఎడిటర్ : కుమార్ పేజీలు : 4 వెల రు : 4/-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar

## ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై రష్యా క్షిపణుల వర్షం



కీవ్‌లోని దాదాపు అన్ని జిల్లాలపై క్షిపణుల వర్షం

విద్యుత్, నీటి సరఫరాకు తీవ్ర అంతరాయం

ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై రష్యా మరోసారి విరుచుకుపడింది. ఉదయం నగరంపై క్షిపణులు, డ్రోన్లతో భీకర దాడికి పాల్పడింది. ఈ 'భారీ దాడి'లో కీవ్‌లోని దాదాపు మిగతా 2లో

## భారత్‌కు అమెరికా అవసరం లేదు: మార్కో రూబియో

దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట బాంబు సంచలనంగా మారింది

తాజాగా ఢిల్లీ పేలుళ్ల ఘటనపై అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో సంచలన వ్యాఖ్యలు చేశారు.



దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట బాంబు సంచలనంగా మారింది. తాజాగా ఢిల్లీ పేలుళ్ల ఘటనపై అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో సంచలన వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## 'బంగ్లా'లో మళ్లీ హింస.. భయం గుప్పిట్లో ఢాకా

పొరుగుదేశం బంగ్లాదేశ్ బాంబులతో దద్దరిల్లుతోంది.

ఇది 2024లో చోటుచేసుకున్న విద్యార్థి నిరసనలను తలపించింది.



ఢాకా: పొరుగుదేశం బంగ్లాదేశ్ బాంబులతో దద్దరిల్లుతోంది. పదవీచ్యుతురాలైన ప్రధాని షేక్ హసీనాపై కోర్టు నుంచి కీలక తీర్పు వెలువడనున్న నేపథ్యంలో గత రెండు రోజులుగా బంగ్లాదేశ్.. కాల్పులు, దేశీయ బాంబు దాడులు చోటుచేసుకుంటున్నాయి. మిగతా 2లో

## పేద విద్యార్థులు డాక్టర్లు అవ్వడానికి అవకాశం ఉంటుంది




- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిపై మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సంచలన ఆరోపణలు చేశారు.
- చంద్రబాబు కుట్రలు పన్ని లక్షల, కోట్ల విలువ చేసే మెడికల్ కాలేజీ భూముల్ని వంద రూపాయలకే విక్రయిస్తున్నాడని ఆరోపించారు.
- చిత్తూరు జిల్లా పుంగనూరులో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ర్యాలీ నిర్వహించారు.

---

కేవలం ఆ నమ్మకంతోనే ప్రపంచ సంస్థలు ఏపీ వైపు చూస్తున్నాయి: మంత్రి నారా లోకేశ్

విశాఖలో 5 ప్రతిష్టాత్మక సంస్థలకు మంత్రి లోకేశ్ భూమిపూజ

'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానం కంపెనీలను ఆకర్షిస్తోందన్న లోకేశ్

అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి ఉన్నామని ఉద్ఘాటన

విశాఖ... తమ మనసుకు దగ్గరైన నగరం అని వ్యాఖ్యలు

బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ విజయంపై నారా లోకేశ్ స్పందిస్తూ, "బీహార్‌లో ఎన్డీయే కూటమి సాధించిన ఘన విజయానికి ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ జీకి అభినందనలు.

ఈ ఘన విజయాన్ని అందుకున్నందుకు బీజేపీ, జేడీయూ, లోక్ జనశక్తి పార్టీల నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు

ప్రజల నమ్మకానికి, ప్రగతి పట్ల వారి ఆకాంక్షలకు ఈ తీర్పు అద్దం పడుతుందని అభిప్రాయపడ్డారు.

.కేవలం 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' మాత్రమే కాకుండా, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంతో పారదర్శక పాలన అందిస్తుండటంతోనే ప్రపంచ దిగ్గజ సంస్థలు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నాయని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.

---

బీహార్ లో మళ్లీ ఎన్డీయే... ఇది 'న-ని'

# పనితీరుకు నిదర్శనం

**బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం**

**ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్**

**ఇది 'నరేంద్ర మోదీ-నితీశ్ కుమార్ర' మ్యాజిక్**

**పారదర్శక పాలనే మా బలం**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం దిశగా దూసుకుపోతుండడం పట్ల ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయంపై నారా లోకేశ్ స్పందిస్తూ, "బీహార్‌లో ఎన్డీయే కూటమి సాధించిన ఘన విజయానికి ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ జీకి అభినందనలు. ఇది 'న- ని' మిగతా 2లో

ఈ విజయంపై నారా లోకేశ్ స్పందిస్తూ, "బీహార్‌లో ఎన్డీయే కూటమి సాధించిన ఘన విజయానికి ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ జీకి అభినందనలు. ఇది 'న- ని' (నరేంద్ర మోదీ-నితీశ్ కుమార్) మ్యాజిక్ పనితీరు. ప్రధాని నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వం, నితీశ్ కుమార్ విశ్వసనీయ పాలనపై ప్రజలు ఉంచిన బలమైన నమ్మకానికి ఈ తీర్పు నిదర్శనం" అని పేర్కొన్నారు.



## ఇదే సరైన సమయం.. రండి పెట్టుబడులు పెట్టండి



- 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు.
- ప్రధాని మోదీ నేతృత్వంలో ఆర్థికంగా సుసంపన్నమైన దేశంగా భారత్ ఎదుగుతోందన్నారు.
- సంపద సృష్టిస్తేనే ప్రపంచంలో పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుందన్నారు.

30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ.. ప్రధాని మోదీ నేతృత్వంలో మిగతా 2లో

---

నరేంద్ర మోడీ నాయకత్వంపై

## ప్రజలకు ఉన్న విశ్వాసమే ఈ ఫలితాలు

**రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ**

ప్రజలు స్పష్టమైన, దృఢమైన తీర్పు ఇచ్చారు

'ఆపరేషన్ అరణ్య' హ్యాష్ ట్యాగ్ తో పవన్ కల్యాణ్ ఆసక్తికర ట్వీట్

'ది వైల్డ్ ఈస్ట్' పుస్తకం ప్రస్తావన తెచ్చిన పవన్ కల్యాణ్

శేషాచలం అడవుల్లో జరిగిన దోపిడీ వివరాలు నన్ను నివ్వెరపరిచాయని వెల్లడి

అడవికి, ప్రకృతికి జరిగిన ద్రోహం తన మనసును కలిచివేసిందంటూ ట్వీట్



బిహార్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపులో సంచలన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అధికార ఎన్డీయే కూటమి ప్రతిపక్షానికి షాక్ ఇచ్చి ఏకంగా 200కు పైగా స్థానాల్లో మెజార్టీ లో దూసుకుపోతుంది. మిగతా 2లో




జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించారు.

ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ 25వేల మెజార్టీతో విజయం సాధించింది. ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత రెండో స్థానంలో నిలిచారు

ఇక, మూడో స్థానంలో ఉన్న బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి డిపాజిట్ కోల్పోయారు..

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ 25వేల మిగతా 2లో

## ప్రజల కోసం మాట్లాడడమే నేరమా?

**ప్రజల కోసం మేము ర్యాలీ చేశాం.**

నకిలీ మద్యం వ్యాపారాలపై ప్రజా ప్రయోజనాల కోసం నిరసన ర్యాలీ నిర్వహించినందుకు తనపై కేసు నమోదు చేశారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు వ్యాఖ్యానించారు.

ప్రజల కోసం మేము ర్యాలీ చేశాం. కానీ ఆ ర్యాలీని పోలీసు విధులకు ఆటంకం కలిగించామంటూ మాపై కేసు పెట్టడం విచారకరం అని అప్పలరాజు అన్నారు.



శ్రీకాకుళం: నకిలీ మద్యం వ్యాపారాలపై ప్రజా ప్రయోజనాల కోసం నిరసన ర్యాలీ నిర్వహించినందుకు తనపై కేసు నమోదు చేశారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు వ్యాఖ్యానించారు. ప్రజల కోసం మేము ర్యాలీ చేశాం. కానీ ఆ ర్యాలీని పోలీసు విధులకు ఆటంకం కలిగించామంటూ మాపై కేసు పెట్టడం విచారకరం అని అప్పలరాజు అన్నారు. గత 16 నెలల్లో తనపై 10 కేసులు నమోదు చేశారు. మిగతా 2లో

---

## ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ డ్రైవర్లతోనే నడిపించండి



- ఆర్టీసీ కార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.
- హైదరాబాద్‌లోని ఆర్టీసీ బస్ భవన్‌లో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో కవిత సమావేశం అయ్యారు.

ఆర్టీసీ కార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని ఆర్టీసీ బస్ భవన్‌లో మిగతా 2లో

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీకి ఓటేసిన ప్రతి ఓటరుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు.

మాగంటి సునీత చివరి వరకు పోరాటం చేశారని కొనియాడారు.

పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి స్పెషల్ థాంక్స్ చెప్పారు.

ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీనే గెలుస్తుందని అన్ని సర్వేలు చెప్పాయని.. చివరి మూడు రోజుల్లో ఏం జరిగిందో ప్రజలకు తెలుసని అన్నారు.

ఈ ఎన్నికతో రాష్ట్రంలో ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ పార్టీనే అనే విషయం స్పష్టమైందన్నారు.

రాజకీయాలకు మాగంటి సునీత కొత్త అయినప్పటికీ అధికార పార్టీకి గట్టి పోటీ ఇచ్చారని కామెంట్ చేశారు.

ఆరు గ్యారంటీల అమలు విషయంలో రేవంత్ సర్కార్ చేసిన మోసాన్ని సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లామని అన్నారు.

ఈ ఎన్నిక ఎలా జరిగిందో అందరికీ తెలిసిందేనని..అభ్యర్థి తమ్ముడికే మూడు ఓట్లు ఉన్నాయని అన్నారు.

ఉప ఎన్నిక ఎలా జరిగిందో

# అందరికీ తెలుసు

**కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బీఆర్ఎస్సే..**

**ప్రతిపక్ష పాత్ర పోషిస్తూనే ఉంటాం**

**కార్యకర్తలు, మాగంటి సునీత ఎంతో కష్టపడ్డారు**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీకి ఓటేసిన ప్రతి ఓటరుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. నందినగర్‌లోని మిగతా 2లో

ఆరు గ్యారంటీల అమలు విషయంలో రేవంత్ సర్కార్ చేసిన మోసాన్ని సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లామని అన్నారు. ఈ ఎన్నిక ఎలా జరిగిందో అందరికీ తెలిసిందేనని..అభ్యర్థి తమ్ముడికే మూడు ఓట్లు ఉన్నాయని అన్నారు. ఏదే ఏమైనా ప్రజా తీర్పును శిరసా వహించాలని.. ఈ ఫలితంతో నిరాశ చెందాల్సిన అవసరం లేదన్నారు.



## ఎంఐఎం మద్దతు, డబ్బులతోనే కాంగ్రెస్ గెలిచింది




- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ గల్లంతైంది.
- దీనిపై కేంద్రమంత్రి, బీజేపీ నేత కిషన్ రెడ్డి స్పందించారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ గల్లంతైంది. దీనిపై కేంద్రమంత్రి, బీజేపీ నేత కిషన్ రెడ్డి స్పందించారు. జూబ్లీహిల్స్‌లో మా ప్రయత్నం మేం చేశామని తెలిపారు. ఎంఐఎం మద్దతు, డబ్బుతోనే కాంగ్రెస్ గెలిచిందని స్పష్టం చేశారు. పేర్కొన్నారు. మిగతా 2లో

# కనిగిరిలో శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రజాదర్బార్





- హాజరైన 6 మండలాల్లోని అధికారులు
- ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన శాసనసభ్యులు ఉగ్ర నరసింహ రెడ్డి
- ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నాం : శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి
- వచ్చేవారం కూడా ప్రజా దర్బార్ నిర్వహిస్తామని తెలిపిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి

**కనిగిరి : ప్రజలకి చేరువ**

కనిగిరి పట్టణం లోని అమరావతి గ్రౌండ్ నందు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు. కనిగిరి నియోజకవర్గంలోని 6 మండలాలకు చెందిన వివిధ శాఖల అధికారులతో కలిసి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించారు. ఆయా శాఖల అధికారులకు ప్రజల నుండి స్వీకరించిన వినతి పత్రాలను వారికి అందజేసి, త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇది మంచి ప్రభుత్వమని, ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమన్నారు. ప్రజా దర్బార్ కు ప్రజల నుండి వివిధ సమస్యలపై 150 వినతులు వచ్చాయని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. వచ్చేవారం కూడా అధికారులతో ప్రజాదర్బార్ నిర్వహిస్తామని, అంతిమంగా ప్రజలు సమస్యలను పరిష్కరించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే తెలిపారు. అంతేకాకుండా ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, కనిగిరి టిడిపి మండల అధ్యక్షులు కె. కృష్ణారెడ్డి, టిడిపి వెలిగండ్ల మండల అధ్యక్షులు ఇంద్రభూపాల్ రెడ్డి, హనుమంతులపాడు మండల అధ్యక్షులు సానికొమ్ము, ఎంపీపీ తిరుపతిరెడ్డి,ద%శీ%తులూరి ప్రకాశం, నారాయణరెడ్డి, డి డి ఓ, మున్సిపల్ కమిషనర్, పామూరు సీ.ఐలు ఆరు మండలాల తాసిల్దారులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు



**చోడవరం ప్రజలకి ప్రతినిధి**

స్థానిక ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా శుక్రవారం శాఖా గ్రంథాలయం 58వ వారోత్సవాలు ప్రారంభించారు. గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్ శిరిగిరిశెట్టి శ్రీరామమూర్తి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభ మైన ప్రారంభమైన వారోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు అని, పుస్తకం ఓ మంచి నేస్తమని తెలిపారు. ఇంచార్జి గ్రంధాలయాధికారిణి ఎం ఎస్ ఎల్ జోగేశ్వరి అధ్యక్షతన గ్రంధాలయ ప్రతిజ్ఞ చేయించారు. గ్రంథాలయంలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ తెలుగు రైతు అధ్యక్షుడు గూనూరు మల్లు నాయుడు, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కందర్ప రమణమూర్తి, సర్పంచ్ బండి నూకాలమ్మ,
కొట్టాపు రూపాదేవీ, ఎంపిటిసి చిన్న, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ టీ. శ్రీను, వార్డ్ మెంబర్,పిఎసిఎస్ అధ్యక్షుడు గూనూరు మూలునాయుడు, సిరిపురపు రమేష్, నానుబిల్లి శ్రీను, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తానవరపు రమణ విశ్రాంత ఉపాధ్యాయుడు ఉపాధ్యాయుల శ్రీనివాస్, జ్యోతిరావు పూలె ఉపాధ్యాయులు, విద్యార్థినులు అధికారులు పాల్గొన్నారు.

# కనిగిరి గ్రంథాలయంలో ఘనంగా బాలల దినోత్సవం





**కనిగిరి : ప్రజలకు చేరువ**

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ వేడుకలను కనిగిరి గ్రంథాలయం నందు ఘనంగా నిర్వహించబడినవి ఈ కార్యక్రమానికి కనిగిరి ఎమ్మార్వో ఎన్ జయలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు అనంతరం నెహ్రూ జయంతి బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పండిట్ జవహర్లాల్ నెహ్రూ మన మొట్టమొదటి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి భారతదేశంలో అనేక సంస్కరణలు తీసుకొని వచ్చి ప్రజలకు ఎంతో మేలు చేశారని ఆయనకి బాలలంటే ఎంతో ఇష్టమని తన పుట్టినరోజు సందర్భంగా పేద విద్యార్థిని విద్యార్థులతో ఎక్కువ సమయం గడిపేవారని కేంద్ర ప్రభుత్వం ఆయన పుట్టిన రోజునే బాలల దినోత్సవం గా ప్రకటించిందని అన్నారు. అనంతరం గ్రంథాలయంలోని పుస్తకాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు గ్రంధాల అభివృద్ధికి నా వంతు టార్పాటు అందిస్తానని తెలిపారు. కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగ అధ్యక్షుడు షేక్ గయాజ్ భాష మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని పండిట్ జవహర్లాల్ నెహ్రూ ఒక నినాదాన్ని తీసుకొని వచ్చారని బాలలకు స్వేచ్ఛ ఎంతో ఉందని గమనించి అనేక హక్కులను సంస్కరణల ద్వారా తీసుకొని వచ్చారని గులాబీ పువ్వులు అంటే ఆయనకు ఎంతో మక్కువని అన్నారు కనిగిరి గ్రంథాలయంలో ప్రభుత్వ విద్యార్థిని విద్యార్థులచే ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినందుకు గ్రంథపాలకులు అహ్మద్ షరీఫ్ గారికి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు షేక్ ఖాజా రెహ్మాన్ 8వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రీట ఫయాజ్ బూత్ ఇంచార్జ్ మస్తాన్ బాబు అఖిల్ షరీఫ్ వలి బడేభాయ్ ఖాదర్ ఖాన్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సచివాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు అనంతరం అందరికీ మిఠాయిలు పంచిపెట్టబడినది.

# ఈ నెల 16న చోడవరం లో బ్రాహ్మణుల ఆత్మీయ కలయిక,

- కార్తిక వన సమారాధన.

**చోడవరం ప్రజలకి చేరువ ప్రతినిధి**

చోడవరం శ్రీ గణేశ గాయిత్రి బ్రాహ్మణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 16న కార్తీక వన సమారాధన నిర్వహిస్తున్నట్లు చైర్మన్ కందర్ప కృష్ణమూర్తి (కిష్టప్ప), అధ్యక్షుడు పుట్రేవు శ్యాం ప్రసాద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. చోడవరం నుండి చీడికాడ రోడ్డులో గల చైతన్య బి.ఈడి కాలేజీ ప్రాంగణంలో బ్రాహ్మణ వన సమారాధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని బ్రాహ్మణ బంధువులందరూ కార్తీక వన సమారాధనలో సాంప్రదాయ రీతిలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు దూర ప్రాంతాల వారికి వృద్ధులకు ఆటో సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ గణేశ గాయిత్రి బ్రాహ్మణ సేవా ట్రస్ట్ ఉపాధ్యక్షుడు ఉపాధ్యాయుల శ్రీనివాసరావు, సంఘ కార్యదర్శ వింజమూరి శంకర్, కోశాధికారి కందర్ప సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు

# వైవిధ్యం..! ఆ బడి సొంతం..!!

- సెల్లుంపుట్టులో అంబరాన్నంటిన బాలల సందడి.

**ముంచంగిపుట్టు ప్రజలకు చేరువ ప్రతినిధి**

కొన్ని పాఠశాలలు వైవిధ్యాన్ని ప్రదర్శిస్తూ తమ ఉనికిని కాపాడుకోవడానికి పరితపిస్తుంటాయి.సరిగ్గా ఆ కోవకు చెందినదే ఈ సరస్వతీ నిలయం కూడా.అల్లూరి సీతారామరాజు (పాడేరు) జిల్లా ముంచంగిపుట్టు మండలం సెల్లుంపుట్టు మరో సారి ఇందుకు వేదికైంది .ఇక్కడ ఏ కార్యకలాపాలన్ని తలపెట్టినా భిన్నంగానే ఉంటుంది.తాజా గా ఈ రోజు జరిగిన బాలల దినోత్సవమే ఇందుకు ఉదాహరణగా



చెప్పుకోవచ్చు. ఈ స్కూల్లో విద్యార్థులే స్వయంగా సభా నిర్వహణ బాధ్యతను తీసుకుంటారు.అంతా తామై వ్యవహరిస్తూ సభను నడిపిస్తారు.ఇలా గత రెండేళ్లు గా కొనసాగుతోంది.స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు పిల్లల్లో ఈ క్రమశిక్షణ ను అలవరిచారు. ఈ రోజు నాడు కూడా విద్యార్థులు ఈ సాంప్రదాయాన్నే తూ.చ తప్పకుండా పాటించారు.వేదిక అలంకరణ నుంచి సభ నిర్వహణ,ముగింపుదశలోని వందన సమర్పణ దాకా మొత్తం పిల్లలే దగ్గరుండి బాధ్యత గా చూసుకున్నారు.ఓ బాలిక అధ్యక్షోపన్యాసం చేస్తూ ఆకట్టుకుంది.ఆంగ్లంలో సంభాషిస్తూ అతిథులను పేరుపేరున ఆహ్వానించింది.వక్తల సందేశాలకు కృతజ్ఞతలు తెలిపుతూ ఆరితేరిన సంధాన కర్త గా శభాష్ అనిపించుకుంది.అయిదో తరగతి విద్యార్థి మంజునాథ్ నెహ్రూ , మరో చిన్నారి పార్థు రాజకీయ నేత వేషధారణలో సందడి చేసారు.విద్యార్థులంతా ఒక్కొరుగా చిల్డ్రన్ డే గురించి మాట్లాడే ప్రయత్నం చేసారు.కొందరు, ఇంగ్లీష్, మరికొందరు తెలుగులో స్పీచ్ ఇచ్చారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌ.ధర్మారావు గారు, సహోపాద్యాయులు గౌ.రెయ్యిల కామేష్ గారు, పిల్లల తల్లిదండ్రులు కార్యక్రమాన్ని తిలకిస్తూ నివ్వెరపోయారు.
అలరించిన నృత్య ప్రదర్శన!! ఈ సందర్భంగా పిల్లల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.చరణానికి తగ్గ అడుగులు వేస్తూ తమ హావభావాలు తో అబ్బురపరిచారు.గంట పాటు ఈ నృత్య ప్రదర్శన కొనసాగింది.

# ఘనంగా జాతీయ బాలల దినోత్సవం



- పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ

**చోడవరం ప్రజలకి చేరువ ప్రతినిధి**

జాతీయ మానవ హక్కుల మండలి (ఎన్.హెచ్.ఆర్.సి) ఆధ్వర్యంలో చోడవరం శివారు ద్వారకా నగర్ ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలో శుక్రవారం జాతీయ నిర్వహించారు. విద్యార్థులకు పెన్, పెన్సిల్స్, రబ్బరు, బిస్కట్లు, చాకొలేట్లు పంపిణి చేశారు. చోడవరం ఎన్.హెచ్.ఆర్.సి ప్రాంతీయ కార్యాలయములో జాతీయ ఛైర్మన్ డాక్టర్ పి. సంపత్ కుమార్ వారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వాహించామని ఛైర్మన్ దేవరపల్లి నవకుమార్ తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని బంగారు భవిష్యత్తు కోసం చిన్ననాటి నుండి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో హెచ్. ఎం. వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు ఈశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర, జిల్లా, ప్రాంతీయ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కార్యదర్శి, కోఆర్డినేటర్లు, కన్వీనర్లు దేవరపల్లి నవకుమార్, ఆషా, ఫణి, జ్యోతి, జోగా తరుణ్, నాగేష్, నాగేశ్వరరావు, అనిల్ కుమార్, పి.అబ్రహం, మణికంఠ, శివకుమార్, పైడి నాయుడు, చిట్టిబాబు కావ్య ఆరాధ్య పాల్గొన్నారు.

# శ్రీ విద్యానికేతన్ హై స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**సింగరాయకొండ ప్రజలకి చేరువ ప్రతినిధి**

శ్రీ విద్యానికేతన్ హై స్కూల్ లో జరిగిన బాలల దినోత్సవ కార్యక్రమంలో చిన్నారులు గులాబీ పూలను నెహ్రూ చిత్రపటానికి సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పటైన కార్యక్రమంలో భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ ఆదర్శాలు,నేటి తరానికి అనుసరణీయమని విద్యానికేతన్ కరస్పాండెంట్ సైకం వెంకటేశ్వర రావు అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సైకం శ్రీవిద్య మాట్లాడుతూ నెహ్రూ సామాజిక స్పృహ,త్యాగనిరతి నేటి బాలలకు ఆదర్శనీయమని చెప్పారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.




# చెవిటికల్లు గ్రామంలో ప్రజా దర్బార్ నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వినతిపత్రాలు స్వీకరించి అధికారులకు తక్షణ పరిష్కార ఆదేశాలు

**నందిగామ ప్రజలకి చేరువ ప్రతినిధి**

కంచికచర్ల మండలం చెవిటికల్లు గ్రామంలో శుక్రవారం ప్రజా దర్బార్ ఓ చురుకుదనం స్పందన సమస్యల పరిష్కార వేదికగా మారింది గ్రామ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే చర్యలు తీసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారుగ్రామ పెద్దలు మహిళలు యువతతో పాటు పలువురు ప్రజలు తమ తమ వినతిపత్రాలు సమర్పించగా సౌమ్య ఒక్కొక్కటి శ్రద్ధగా పరిశీలించారు

# బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు.

**కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి**

కందుకూరు పట్టణంలోని పామూరు రోడ్డు నందు బిఆర్ ఆక్స్ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ లో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందస్తుగా మాజీ భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పూలమాలవేసి,ఆయన ఆధునిక సాంకేతిక భావాలను,పిల్లల పట్ల ఆయనకు గల ప్రేమను స్మరించుకోవడం జరిగింది.అనంతరం బాల,బాలికలు నృత్య ప్రదర్శనలు, ఆటపాటలతో పాఠశాల ప్రాంగణమంతా



అలరించారు. యాజమాన్య సిబ్బంది విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేసి,స్వీట్స్ పంచిపెట్టి,బహుమతులు అందజేసారు.ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు గారు మాట్లాడుతూ.. ప్రతి ఏడాది నవంబర్ 14న జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా చిల్డ్రన్స్ డే జరుపుకుంటారని నేడు పిల్లలందరికీ ప్రత్యేకమైన రోజు అన్నారు.పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యాసంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కరరావు మాట్లాడుతూ.. విద్యార్థులు బాల్యం నుంచే క్రమశిక్షణ నైతిక విలువలు కలిగి చదువులోనే ఆనందాన్ని వెతుకుతూ ఉన్నత శిఖరాలు అధిరోహించి సమాజానికి ఉపయోగపడాలని తెలిపారు. కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి. నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్ తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో ఆయిల్ ఫామ్ పై అవగాహన కార్యక్రమం ఉద్యాన అధికారులు



**కందుకూరు : ప్రజలకి చేరువ**

మండలంలోని ఓగూరు ఆర్ ఎస్ కె మరియు కొండముడుసుపాలెం ఆర్.ఎస్.కె నందు శుక్రవారం ఆయిల్ పామ్ అవగాహన కార్యక్రమం జిల్లా ఉద్యాన అధికారి ఎం.వి. సుబ్బారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొనగా ఆయిల్ పామ్ పంట ఆవశ్యకత ,కంపెనీ చట్టబద్ధత,మొక్కలు ఎంపిక విధానం, ఎరువుల యాజమాన్యం, దిగుబడి వివరములను కంపెనీ ఎం.డి హరీష్ , రైతులకు తెలియజేశారు. ఆయిల్ పామ్ ప్లాంటేషన్ ప్రైవేట్ లిమిటెడ్ నాణ్యమైన మొక్కలను రైతులకు సాగు కొరకు అందజేస్తారు. 4వ సంవత్సరం నుండి దిగుబడి వస్తుంది, కలెక్షన్స్ సెంటర్లు ఏర్పాటు చేసి ఆయిల్ పామ్ గెలలు కొనుగోలు చేస్తామని తెలియజేశారు. జిల్లా ఉద్యాన అధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రైతులకు ఆయిల్ పామ్ పంట సాగుకు నాలుగు సంవత్సరాల పాటు రాతి ప్రభుత్వం అందజేస్తుందని, నాలుగు సంవత్సరాలు కలిపి ఒక హెక్టారుకు 71 వేలు రూపాయల రాయితీ, అనగా మొక్కలు కొనుగోలుకు 29,000 ప్లస్ అంతర సేద్యం అంతర పంట సాగుకు 42000(71000) రూపాయల అందిస్తున్నారని తెలియజేశారు. కనుక రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్యాన అధికారి బి. జ్యోతి నిర్వహించగా రైతులు, ఆర్ ఎస్ కె సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు





**సింగరాయకొండ ప్రజలకి చేరువ ప్రతినిధి**

మండలంలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల,గవదగట్లవారిపాలెం లో బాలల దినోత్సవం సందర్భంగా వివిధ సాంస్కృతిక, వినోద కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు అర్రిబోయిన రాంబాబు అధ్యక్షత వహించారు.ఈ సందర్భం గా విద్యార్థులు పాటలు, నృత్యాలు, క్విజ్, డ్రాయింగ్, గేమ్స్ వంటి అనేక పోటీల్లో చురుకుగా పాల్గొన్నారు. విజేతలకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక బహుమతులు అందజేశారు అనంతరం పిల్లలకు బాలల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి, సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి విద్యతో పాటు నైతిక విలువలు కూడా ముఖ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ“పిల్లలు దేశ భవిష్యత్తు. మీరు ఎలాంటి మార్గంలో నడుస్తారో, రేపటి సమాజం కూడా అదే దారిలో నడుస్తుంది. విద్య అంటే కేవలం పుస్తకాల జ్ఞానం మాత్రమే కాదుబీ క్రమశిక్షణ, నైతికత, పరస్పర గౌరవం కూడా అంతే ముఖ్యమైనవి. మీరు చిన్నప్పుడే మంచి అలవాట్లు అలవరచుకుంటే, పెద్దయ్యాక ఏ విఘ్నం వచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటారు.మీరు మీ లక్ష్యాలను పెద్దగా పెట్టుకోండి. చిన్న ప్రయత్నం కూడా మీ భవిష్యత్తును తీర్చిదిద్దే ఒక పెద్ద అడుగు అవుతుంది. గురువుల మాట వినండి, తల్లిదండ్రులను గౌరవించండి, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని సంకల్పించండి” అని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు.

# 16వ తేదీన శాసనసభ్యులు ఉగ్ర నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో జాబ్ మేళా కార్యక్రమం




**కనిగిరి: ప్రజలకి చేరువ**

జననీ చారిటబుల్ ట్రస్ట్ మరియు మ్యాన్ పవర్ మేనేజ్ మెంట్ సౌజన్యంతో ఎమ్మెల్యే డా.ముక్క ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 16న కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్ నందు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. హీరో కంపెనీ లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, 10th, Inter, Degree, B.Tech విద్యార్హత కలిగిన వారికి జీతం రూ.22000 లు వరకు ఉంటుందన్నారు.శ్రీ సిటీ, నెల్లూరు జిల్లా లో జాబ్ చేయవలసి ఉంటుందని, 18 నుండి 28 సంవత్సరాల మహిళలు, 18నుండి 26 సంవత్సరాల పురుషులు ఈ జాబ్ కు అర్హులన్నారు. ఎంపికైన వారికి కంపెనీలో భోజనం, రవాణా సౌకర్యం ఉచితం ఉంటుందన్నారు.వివరాలకు 7032088330, 9502382204, 08402-27 27 27, 7382601555 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

# వైసీపీ ప్రభుత్వం లోనే ఎస్సీలకు సంక్షేమ సుపరిపాలన అందింది





**కనిగిరి : ప్రజలకి చేరువ**

గత వైసీపీ ప్రభుత్వం లోనే యసి,ఎస్టీ,మైనార్టీ ప్రజలకు సంక్షేమ పాలన అనిందని ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లడంలో కొంతమేర నాటి వైసిపి ప్రభుత్వం విఫలం అవడం జరిగిందని వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం అన్నారు ప్రకాశం జిల్లా ఎస్సీ సెల్ విస్తృత స్థాయి సమావేశంలో కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం ఆధ్వర్యంలో కనిగిరి ఎస్సీ సెల్ నాయకులు ఒంగోలు తరలివచ్చారు ఈ సందర్భంగా రాష్ట్ర



యసి, సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం మాట్లాడుతూ వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు టివిఆర్ సుధాకర్ బాబు అందించిన సందేశాన్ని కనిగిరి నియోజకవర్గం ప్రజలకు చేరవేసేందుకు ప్రతి ఒక్కరం కృషి చేస్తామని అన్నారు అలానే రాష్టంలో సంక్షేమ సుపరిపాలన తిరిగి కొనసాగాలంటే రాష్ట్రంలో తిరిగి జగన్ అన్న ముఖ్యమంత్రి కావాలని అన్నారు కనిగిరి నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా దద్దాల నారాయణ యాదవ్ ను అధిక మెజార్టీతో గెలిపించేందుకు వైసీపీ శ్రేణులు అహర్నిశలు పాటుపడతున్నాయని రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం అన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తాతపూడి నాని, గోన జేమ్స్, మహిళ నాయకురాలు ఐముళ్ళ నాగమణి, పాపబత్తిని నాగేశ్వరావు,రామచంద్రపు ఐజాక్, కుమ్మరి కుంట బాబు, జి బాలనారాయణ, బాలసాని యెహొషువ జుటికే దేవసహాయం, గూడూరి విజయరాజు, వరమ్మ, సుస్మిత, కత్తి మరియ దాసు, కత్తి లాజరు, కత్తి అశోక్, మాణిక్యరావు, ముద్ద చందు, తదితరులు పాల్గొన్నారు

# పెనుగంచిప్రోలు మండలం గుమ్మడిదూరు గ్రామంలో విషాదం

## - ప్రహరీ గోడ కూలి ఇద్దరు మృతి ఒకరి పరిస్థితి విషమం



**నందిగామ ప్రజలకి చేరువ**

పెనుగంచిప్రోలు మండలంలోని గుమ్మడిదూరు గ్రామంలో పెనువి షాదం అలుముకుంది రోజు లాగానే గ్రామంలో ఉన్న కొంతమంది రోడ్డు మీదకు వచ్చి కూర్చొని ముచ్చట ఆడుతున్నారు కానీ ఆ ముచ్చటే వారి పాలిట యమపాశంగా తయారయింది సంఘటన జరిగిన రోజుకు ముందు సైడ్ కాలవ కోసం అధిక లోతులో గుంట తీసి వదిలేశారు గోడ భీమ్ కింద వరకు తీసి ఉండడం చేత పారి గోడ రోడ్డు మీదకు ఒరిగి ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరి ఒకరు మార్గం మధ్యలో మృతి చెందారు మరి ఒకరికి పరిస్థితి విషమంగా ఉన్నది మృతుల వివరాలు కలపాల స్వరాజ్యం 60 ఆకుల యేసు 50 ఘటన స్థలాన్ని సీఐ వెంకటేశ్వర్లు ఎస్సై అర్జున్ ఎంఆర్ఓ శాంతిలక్ష్మి ఎండిఓ శీను పరిశీలించారు

# బాలల హక్కులపై న్యాయ విజ్ఞాన సదస్సు

**కందుకూరు : ప్రజలకి చేరువ**

కందుకూరు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా కందుకూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించబడినది. ఈ కార్యక్రమమునకు బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ద్వారకా రాణి అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో న్యాయవాదులు పోకూరి కోటయ్య, పండిట్ సంపత్, ముప్పవరకు కిషోర్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ బాలల హక్కులు గురించి, భారత రాజ్యాంగంలో బాల బాలికలకు పొందుపరిచిన చట్టాలపై అవగాహన కల్పించారు. బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు. న్యాయవాది సంపత్ కుమార్ మౌనంగానే ఎదగమని పాడిన పాట పిల్లల్లో ఉత్సాహాన్ని నింపింది.

